క్లుప్తంగా

హాల్ నిర్మాణానికి భూమి పూజ



నిజామాబాద్ రూరల్ : నగరంలోని కంఠేశ్వర్ ఆలయంలో శుక్రవారం హాల్ నిర్మాణానికి ఆలయ కార్యదర్శి శ్రీరాం రవీందర్ భూమి పూజ చేశారు. ఇందుకు కోసం బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి రూ.12 లక్షల నిధులు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది అమ్మారావు, సాయి తదితరులు పాల్గొన్నారు.

6న ధర్నాను జయప్రదం చేయాలి



జక్రాన్‌పల్లి : కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ కార్మికుల సమస్యల్ని పరిష్కరించాలని కోరుతూ జిల్లా కేంద్రంలో ఈనెల 6న తలపెట్టిన ధర్నాను జయప్రదం చేయాలని ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసు పిలుపునిచ్చారు. జక్రాన్‌పల్లి మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.సుప్రీంకోర్టు 2016 అక్టోబర్ 26న సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తీర్పునిచ్చిందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయకుండా కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో ఐఎఫ్‌టీయూ అధ్యక్షుడు గంగాధర్, నాయకులు బాలయ్య, గంగాధర్, భాను చందర్, రాజన్న, పల్నాటి సాయిలు, అర్గుల్ మోహన్, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

క్షత్రీయులకు కోర్టు కేసులలో ఉచిత సేవలు



ఆర్మూర్‌టౌన్: క్షత్రీయ కులస్తులకు కోర్టు కేసులలో ఎటువంటి ఫీజు తీసుకోకుండా ఉచితంగా వాదిస్తానని ఆర్మూర్ పట్టణానికి చెందిన ప్రముఖ న్యాయవాది గటడి ఆనంద్ ప్రకటించారు. పట్టణంలోని చిన్న బజార్ వద్ద గల శ్రీ లక్ష్మీనారాయణ మందిరంలో దుర్గాదేవి నవరాత్రి విజయదశమి పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన మాట్లాడారు. గత నాలుగు సంవత్సరాల నుంచి ఉచిత నోటరీ సేవలు అందిస్తున్నానని క్షత్రీయులు ఈసేవలను వినియోగించుకోవాలని తెలిపారు. క్షత్రీయ సమాజ్ అధ్యక్ష, కార్యదర్శులు రెడ్డి ప్రకాష్, బారడ్ గంగా మోహన్, ఉపాధ్యక్షుడు జెస్సు ఆనంద్, యువజన సమా జ్ అధ్యక్షులు సంతోష్, పడాల్ గణేష్, ఖాందే ష్ శ్రీనివాస్, బొబిడే కిషన్, మహిళా సభ్యులు పాల్గొన్నారు

కంటి వైద్య శిబిరం



బోధన్: సాలూర మండలం కుమ్మన్‌పల్లిలో శుక్రవారం లయన్స్ క్లబ్ ఆఫ్ అ య్యప్ప సేవా, లయన్స్ క్లబ్ ఆఫ్ బోధన్ శాఖ ల ఆధ్వర్యంలో ఉచిత కంటి , షుగర్ వ్యాధి నిర్ధారణ వైద్య శిబిరం నిర్వహించారు. రోగుల కు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కంటిలో మోతి బిందు కలిగిన పలువురికి ఉచిత ఆపరేషన్ కోసం బోధన్ లయన్స్ ఆస్పత్రికి రిఫర్ చేశారు.లయన్స్ డిస్ట్రిక్ట్ ఐ క్యాంప్ చైర్మన్ సూరబత్తుని శ్రీనివాస్‌రావు, లయన్స్ క్లబ్ ఆఫ్ అయ్యప్ప సేవా అధ్యక్షుడు ఎం. గోవింద్ రెడ్డి, కార్యదర్శి కుమ్మరి పోశెట్టి, ప్రతినిధులు తదితరులున్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	1,23,500	వెండి(కిలో)	1,57,000
22 క్యారెట్స్	1,14,127		- నిజామాబాద్ బిజినెస్

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	180
		లైవ్	140
స్కిన్‌లెస్	200	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	16	30	గాజరుగడ్డ	40	80
బెండకాయ	40	80	పచ్చిమిర్చి	30	60
బీరకాయ	40	80	దోసకాయ	30	60
దొండకాయ	40	80	ఆలుగడ్డ	30	60
బీర్నిసుకాయ	40	80	గోబిగడ్డ	15	30
కాకరకాయ	40	80	గోబిపువ్వు	40	80
వంకాయ	40	80	బీట్‌రూట్	40	80
పాలకూర	80	160	కరివేపాకు	40	80
మెంతికూర	80	160	చామగడ్డ	30	60
కొత్తిమీర	80	160	చిక్కుడుకాయ	50	100
పుదీనా	50	100	గోరుచిక్కుడు	50	90
క్యాప్సికం	50	100			

-సుభాష్‌నగర్

ఘనంగా దసరా వేడుకలు



న్యావనందిలో శమీ చెట్టుకు పూజలు చేస్తున్న గ్రామస్తులు



పడకల్‌లో దసరా ఉత్సవాల్లో పాల్గొన్న గ్రామస్తులు

సిరికొండ/జక్రాన్‌పల్లి/నిజామాబాద్ రూరల్/మోపాల్ : నిజామాబాద్ రూరల్, అర్బన్ నియోజకవర్గాల్లోని గ్రామాల్లో గురువారం దసరా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా శమీ చెట్టుకు పూజలు చేశారు. అనంతరం విజయదశమి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నగరంలోని ప్రతాప్ గల్లిలో ఆర్యసమాజం కార్యాలయంలో ఆర్యసమాజం ఇందూరు శాఖ ఆధ్వర్యంలో ఆచార్య యోగా సిద్ధిరాములు నేతృత్వంలో హోమం ఘనంగా నిర్వహించారు.ఆర్యసమాజ్ నుంచి సిర్నాపల్లి గడి, గోల్‌హనుమాన్, పూలాంగ్ చౌరస్తా మీదుగా వినాయక్‌నగర్ గణపతుల బావి వరకు కర్రసాము, కోలాటాలతో శోభాయాత్ర చేపట్టారు. శోభాయాత్రలో చిన్నారుల వేషధారణ ఆకట్టుకుంది. మోపాల్ మండలం బాడ్సి, నగరశివారులోని బోర్గాం(పి) గ్రామాల్లో గురువులు వెల్మ మహిపాల్‌రెడ్డి, మర్రి దశరథ్‌రెడ్డి ఆధ్వర్యంలో జడ కొప్పు కోలాటం ఆట ఆకట్టుకుంది.

యువమిత్ర, యువజన సంఘ ఆధ్వర్యంలో అలాయ్‌బలాయ్



నిజామాబాద్ అర్బన్ : నగరంలోని మాణిక్ భవన్ పాఠశాలలో పదో తరగతి చదివిన 1988–89 బ్యాచ్ విద్యార్థులు 35 ఏళ్ల క్రితం యువమిత్ర యువజన సంఘం ఏర్పాటు చేసుకున్నారు. ఈసంఘం ఆధ్వర్యంలో దసరా సందర్భంగా గురువారం అలాయ్ బలాయ్ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ప్రతి సంవత్సరం అలాయ్ బలాయ్ కార్యక్రమం నిర్వహించుకుంటామని సంఘం అధ్యక్షుడు యంసాని రవీందర్‌తెలిపారు. యువమిత్ర యువజన సంఘం ప్రధాన కార్యదర్శి గంగాదాస్, కోశాధికారి మూడ వెంకటేష్, పీఆర్వో వారణాసి మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.



వినాయక్‌నగర్‌లో శమీ చెట్టు వద్ద ప్రజలు



ఆర్యసమాజ్‌లో హోమంలో పాల్గొన్న భక్తులు



ఆర్యసమాజ్ ఆధ్వర్యంలో శోభాయాత్రలో చిన్నారుల వేషధారణ

వైభవంగా దుర్గామాత శోభాయాత్ర



నల్లగుట్ట తండాలో శోభాయాత్ర



డిచ్‌పల్లి మండల కేంద్రంలో ..

జక్రాన్‌పల్లి/డిచ్‌పల్లి/సిరికొండ/నిజామాబాద్ రూరల్ : నిజామాబాద్ రూరల్, అర్బన్ నియోజకవర్గాల్లోని గ్రామాల్లో పది రోజులుగా పూజలందుకున్న దుర్గామాత శుక్రవారం నిమజ్జనానికి తరలివెళ్లింది. రంగు రంగుల పూలతో ప్రత్యేకంగా అలంకరించిన వాహనాలలో భవానీ మాల ధారణ భక్తుల ఆధ్వర్యంలో ఘనంగా శోభాయాత్ర నిర్వహించారు.గ్రామంలోని ప్రధాన వీధుల గుండా సాగిన దుర్గామాతకు సుహాసినులు భక్తిశ్రద్ధలతో మంగళ హారతుల ద్వారా స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేశారు. శోభాయాత్రలో యువకులు, మహిళలు, భక్తులు భజన పాటలు, కోలాటాలతో ఉత్సాహంగా ఆడిపాడారు.



రావుట్లలో దుర్గామాత ఊరేగింపులో పాల్గొన్న భక్తులు

అభివృద్ధి కోసం పని చేస్తా

- ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి
- అంకాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అలయ్ బలాయ్



అంకాపూర్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాకేష్‌రెడ్డి

ఆర్మూర్: తనకు జన్మనిచ్చిన ఊరు.. నియోజకవర్గం అభివృద్ధి కోసం మాత్రమే తాను పని చేస్తానంటూ తనకు అన్ని రాజకీయ పార్టీల నాయకులతో బంధుత్వం, స్నేహం ఉందని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి పేర్కొన్నారు. ఆర్మూర్ మండలం అంకాపూర్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అలయ్ బలాయ్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అభివృద్ధిలో రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. విదేశాల్లో స్థిర పడ్డప్పటికీ కన్నవారి యోగా క్షేమాలు పట్టించుకుంటూ సొంత ఊరి కోసం ఏమైనా చేయాలని సూచించారు. సమావేశంలో జాతీయ పసుపు బోర్డు సంస్థ చైర్మన్ పల్లె గంగారెడ్డి, మార్క్‌ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి, గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మార చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో సత్తా చాటాలి




సీతాయిపేటలో పార్టీ కండువాను కప్పుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి
- స్థానిక సంస్థల ఎన్నికల్లో వ్యూహాలపై నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం

జక్రాన్‌పల్లి/ధర్పల్లి/సిరికొండ/ఇందల్వాయి : స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు సత్తా చాటాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి పేర్కొన్నారు. శుక్రవారం జక్రాన్‌పల్లి, సిరికొండ, ఇందల్వాయి మండల కేంద్రాల్లో శుక్రవారం బీజేపీ కార్యకర్తలతో స్థానిక ఎన్నికలపై సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై సమావేశంలో పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. జెడ్పీ చైర్మన్‌గా బీజేపీ అభ్యర్థి ఉండాలంటే మెజారిటీ జెడ్పీటీసీ స్థానాల్లో అభ్యర్థులను గెలిపించాలని కోరారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార కాంగ్రెస్‌కు ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు. పార్టీ అభ్యర్థుల గెలుపుకు నాయకులు, కార్యకర్తలు బూత్ లెవెల్ నుంచి కృషి చేయాలన్నారు. ధర్పల్లి మండలం సీతాయిపేట్, గుడితండాకు చెందిన బీఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీలకు చెందిన కార్యకర్తలు గ్రామంలోని యువకులు, మహిళలు శుక్రవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులచారి ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. వారికి దినేష్ కులచారి కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఓట్ల కోసం గ్రామాల్లోకి వచ్చే కాంగ్రెస్ నాయకులను ఇచ్చిన హామీలపై నిలదీయాలని పేర్కొన్నారు. స్థానిక ఎన్నికల్లో ఎల్లవేళలా అందుబాటులో ఉండి గ్రామాన్ని అభివృద్ధి చేసే వ్యక్తులకు ఓటు వేయాలని సూచించారు. జక్రాన్‌పల్లిలో జరిగిన కార్యక్రమంలో జిల్లా బీజేవైఎం ఉపాధ్యక్షుడు వంశీగౌడ్, మాజీ ఎంపీపీ అనంత్‌రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు పాట్కురి తిరుపతిరెడ్డి, పార్టీ రూరల్ కన్వీనర్ పద్మారెడ్డి, పార్టీ అధ్యక్షుడు ప్రసాద్, మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, నాయకులు కుంట శ్రీనివాస్, రాజారెడ్డి, జగదీశ్వర్, మహేందర్, సంజీవ్, విక్రమ్, కొప్పు రాజేందర్, దత్తాద్రిగౌడ్ తదితరులు పాల్గొన్నారు. ధర్పల్లి మండలంలో జరిగిన కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మహిపాల్, నాయకులు కర్క గంగారెడ్డి, మురళి గౌడ్, నరేష్ గౌడ్, బాల్ రెడ్డి ,సరిచంద్ తదితరులు పాల్గొన్నారు. సిరికొండ మండలంలో పార్టీ మండలాధ్యక్షుడు సంజీవ్‌రెడ్డి, రాజేశ్వర్, రంజిత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఇందల్వాయిలో మండల అధ్యక్షుడు సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు చిన్ను, కే.పీ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, మోహన్ రెడ్డి, నాయిడి రాజన్న, జగత్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

గాంధీకి ఘన నివాళి



గాంధీ చౌక్‌లో .. నుడా చైర్మన్ కేశ వేణు



గాంధీచౌక్‌లో గాంధీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న అదనపు కలెక్టర్ అంకిత్

సుభాష్‌నగర్/మోపాల్/ధర్పల్లి/సిరికొండ/డిచ్‌పల్లి/జక్రాన్‌పల్లి/నిజామాబాద్ నాగారం/నిజామాబాద్ అర్బన్/నిజామాబాద్ సిటీ: నిజామాబాద్, రూరల్ అర్బన్ నియోజకవర్గాల్లోని గ్రామాల్లో గురువారం గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా నాయకులు గాంధీ విగ్రహాలు, చిత్రపటాలకు నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. నగరంలోని గాంధీచౌక్‌లో ఆయన విగ్రహానికి నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పూలమాలలేసి ఘన నివాళులు ర్పించారు. ఈసందర్భంగా దేశానికి ఆయన చేసిన సేవలను అర్బన్ ఎమ్మెల్యే కొనియాడారు. గాంధీ చౌక్‌లో ఆయన విగ్రహానికి అదనపు కలెక్టర్ అంకిత్, నుడా చైర్మన్ కేశవేణు నివాళులు అర్పించారు. కాంగ్రెస్ భవన్‌లో, తిలక్ గార్డెన్ వద్ద గాంధీ విగ్రహాలకు నివాళులు అర్పించారు. అలాగే లాల్‌బహదూర్‌శాస్త్రి జయంతి సందర్భంగా నగరంలోని తిలక్‌గార్డెన్ చౌరస్తాలోని ఆయన విగ్రహానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు.



గాంధీ చౌక్‌లో.. లయన్స్‌సహారా క్లబ్ సభ్యులు



జక్రాన్‌పల్లి మండలం పడకల్‌లో..



డిచ్‌పల్లిలోని పోలీస్ ఏడో బెటాలియన్‌లో.



ధర్పల్లిలో.. కాంగ్రెస్ నాయకులు



సిరికొండలో.. కాంగ్రెస్ నాయకులు



లాల్ బహదూర్ శాస్త్రి విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్

ప్రమాదకరంగా మూల మలుపులు

- ధర్పల్లి మండలంలో రోడ్డుకిరువైపులా ఏపుగా పెరిగిన చెట్లు
- కనిపించని సూచిక బోర్డులు
- పట్టించుకోని అధికారులు

ధర్పల్లి: మండలంలోని హోన్నాజిపేట్ , వాడీ గ్రామానికి వెళ్లే మార్గంలో పలుచోట్ల మూలమలుపులు ఉన్నాయి. చెట్లు, ముళ్ల పొదలు ఏపుగా పెరిగి చోట మూల మలుపులు కనిపించని పరిస్థితి నెలకొంది. సిరికొండ మండలానికి చెందిన పలు గ్రామాల వాహనదారులు ధర్పల్లి మండల కేంద్రం పాటు జిల్లా కేంద్రానికి రాకపోకలు ఈ మార్గం మీదనే కొనసాగిస్తారు. హోన్నాజిపేట్ పెద్దమ్మ ఆలయం , వాడీ గ్రామం వద్ద మూడు ప్రమాదకరపు మూల మలుపులు ఉన్నాయి. ఇక్కడ మూలమలుపుల వద్ద సూచిక బోర్డులు లేకపోవడంతో పాటు రోడ్డుకు ఇరువైపులా భారీగా చెట్లు పెరిగాయి . దీంతో వాహనదారులకు ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో ప్రమాదాలకు గురై ఆస్పత్రి పాలవుతున్నారు. ఈ మూల మలుపుల వద్ద గతంలో వాహనాలు ఢీకొని మరణించిన సంఘటనలు ఉన్నాయి. మూల మలుపుల వద్ద వాహనదారులకు రోడ్డు స్పష్టంగా కనిపించేలా చెట్ల కొమ్మలు, ముళ్ల పొదలు తొలగించి, అధికారులు సూచిక బోర్డులు ఏర్పాటు చేయాల్సి ఉంది, అలాగే వేగ నియంత్రణకు రోడ్డుపై స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలి. ఇప్పటికైనా అధికారులు దృష్టి సారించి ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

చెట్ల కొమ్మలు తొలగించాలి



మూలమలుపుల వద్ద చెట్లు దట్టంగా పెరిగి ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక వాహనదాలు ప్రమాదాలకు గురి అవుతున్నారు. మలుపుల వద్ద ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలి. అధికారులు చొరవ తీసుకొని హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలి.

– బాలకిషన్, వాహనదారుడు, గడ్కోల్



హోన్నాజీపేట్ వద్ద ఉన్న ప్రమాదకరపు మూలమలుపు



వాడీ శివారులోని మూలమలుపు వద్ద ఇరువైపులా పెరిగిన చెట్ల కొమ్మలు

హమాలీ భవన్ నిర్మాణానికి స్థలం కేటాయించాలి

రుద్రూర్ : మండల కేంద్రంలో హమాలి భవన్ నిర్మాణానికి స్థలం కేటాయించాలని హమాలి యూనియన్ రుద్రూర్ మండల కన్వీనర్ బందేల భీమయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం రుద్రూర్ లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 50 ఏండ్లు నిండిన హమాలీ కార్మికులకు నెలకు రూ. ఐదు వేలు పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. హమాలీ యూనియన్ నాయకులు మహబూబ్, గంగాధర్, ఎర్రన్న లక్ష్మణ్, భూమయ్య, రాములు, గంగారాం, పీరయ్య తదితరులు పాల్గొన్నారు.